

అతను ఒంటరిగానే వచ్చాడు. మంచిపనే చేశాడు. అయిదు సంవత్సరాలకి పూర్వం "నాకు పదుగురు పిల్లలే పుట్టారనుకుంటాను. నువ్వు లేవనే తలకి అభ్యంగనం గావించుకుంటాను. నువ్వు మా ముఖాల్ని చూడకుండా ఉంటే అంతే చాలు. అదే నువ్వు నీ పుట్టినింటికి, నిన్ను కన్న ఈ పాపులకి చేయగలిగే ప్రత్యుపకారం" అని వ్రాసిన సింగారంపిళ్లై ఉత్తరాన్ని చూసి జవాబే వ్రాయక "సరే అలాగే కానీ" అన్నట్టు మౌనం వహించాడు రవి. అలాంటి రవికి అతని తల్లి చేసిన అఘాయిత్యంవల్ల, వెంటనే బయలుదేరి రమ్మని ఉత్తరం వ్రాసి నిన్నటి నుంచి "వాడు ఒంటరిగానే వస్తాడా లేక ఆ దొరసాన్ని కూడా లాక్కుని వస్తాడా, నా పరువు తీస్తాడా" అని మధనపడుతున్న సింగారంపిళ్లైకి బండిలోంచి రవి మాత్రం దిగడం చూసి, మనస్సు కొంచెం స్థిమితపడింది.

"రవి సాధారణ తెల్ల పంచ, షర్టు వేసుకుని పాత రవిలాగే వచ్చాడు .... ఐదు సంవత్సరాలలో, ఇరవై ఎనిమిది సంవత్సరాలు నిండగానే, చాలా పెద్దమనిషిగా మారిపోయాడు. తలమీద, ముందర వక్కన కొంచెం బట్టతల అయింది.... చూడ్డానికి అతని అన్న సుందరం కంటె వయస్సయినట్లు కనబడ్డాడు, రవి—అందం తగ్గలేదు. ఇంకా తెల్లబడ్డాడు. కొంచెం పుష్టి చేశాడు. అందానికి, తెలివితేటలకి ఏం కొరత ? చిన్న వయస్సులోనే తెలుసు ..... సుందరం ఊరు చుట్టి రావటానికే పనికివస్తాడు అని. వీడి తెలివిని నమ్మి, పట్నానికి పంపి చదివిస్తే, చదువుకునే కుర్రాడి బుద్ధి ఆ దొరసానిమీద పోయింది కదా ! .... ఊఁ !"

"నాన్నా !"

చేతిలో సూటుకేసుతో తనని చూసి ముఖం తిప్పుకున్న తండ్రి వెనకనించి అతను మెల్లగా పిలిచాడు. ఆయన తిరిగి చూడలేదు. ఆయన కళ్ళు మాత్రం చెమ్మగిలాయి. అది రవికి తెలియదు.

అతడు ఆయన వెనకే తల్లొంచుకుంటూ మెల్లగా నడుస్తున్నాడు.

తర్వాత విచారంతో కూడిన స్వరంతో : "అమ్మ కెలాగ ఉంది ? ఇలా ఎందుకు చేసింది ? ఈ వయస్సులో ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేయు దానికి కారణం ఏమిటి ?" అని అతను ఒకటి తర్వాత ఒకటి మూడు ప్రశ్నలు వేయగా వాటి అన్నింటికీ అతని ముఖం చూడకుండానే "మధ్య హాలు గదిలో పడుకుంది. లోపలికెళ్లి చూసి దాన్నే అడుగు. ఈ యింట్లో ఒక్కొక్కరికీ ఏంతి పోతోంది..... ఊఁ. కర్మ" అని విసుగుతో ఒకే జవాబు చెప్పి పీథరుగుమీద కండువా పరుచుకుని కూర్చుని, లోపలి కెళ్లుతున్న కొడుకుని వెనకనించి చూశారు.

"కొడుకన్న పాశమే నాలో అంతరించిపోయింది. .... లేదు. అడుగంటి పోయిందని అనుకుంటున్నాను. కన్నతల్లి ఇలా అనుకుని సరిపెట్టుకు ఉండగలదా? అది పడే నావి అందుకోవద మని ఇలాంటి పని

చేయిస్తా ? ....'' అని పెళ్ళాంగూర్చి అనుకుని సింగారంపిళ్ళె రెండు రోజులకు ముందు ఆవిడ గన్నేరు వేరు నూరుకుని త్రాగి ఆత్మహత్య చేసుకోడానికి యత్నించినదానికి కారణాల్ని ఎన్నింటినో అనేక పర్యాయాలకి తర్వాత ఇప్పుడు మళ్ళీ ఒక సారి ఆలోచించి చూశారు.

సింగారంపిళ్ళె భార్య అలమేలమ్మకి ఎన్నో కొరతలు .... పెద్దవాడు సుందరానికి పెళ్ళి అయి పది సంవత్సరా లయ్యాయి. పిల్లలు లేరు. తన ముద్దుల రెండో కొడుకు పట్నంలో చదువు ముగించి వచ్చి పెళ్ళి చేసుకుని ఇంటిపట్టున ఉండి ఘనంగా బ్రతుకుతా డనుకుంది. ఆ ఆశ కూడ నెరవేరలేదు. రవి, తనతోబాటు తనకు సీనియరుగా పనిచేస్తున్న డాక్టరు, ఒక యూరోపియన్ వనితను ప్రేమించి, ఆమెనే పెళ్ళాడతానని ఇంట్లో చెప్పినపుడు సింగారంపిళ్ళెకి, రవికి వాగ్వాదాలు జరిగినపుడు కూడా అలిమేలమ్మ మౌనంగానే ఉండింది.

ఆమె మౌనాన్నే అంగీకారంగా తండ్రీ కొడుకు లిద్దరూ అనుకుని వారి వారి ఉద్దేశాల్ని వారు బలపర్చుకుని బంధాల్ని తెంపుకున్నారు. ఇప్పుడు ఆ దొరసాని, రవి కలిసి చెన్నపట్నంలో నర్సింగ్ హోమ్ నడుపుతున్నారు.

రవి పట్నానికి వెళ్ళిపోయి, ఆమెని తను పెండ్లి చేసుకున్నా నన్న వార్త తెలియజేసినపుడు అలిమేలమ్మ సంతోషపడిందా అన్న విషయం ఎవరికీ తెలీదు. కానీ, ఆమె భర్త మాత్రం 'వాడు నా కొడుకు కాదు. నేను తలకి స్నానం చేసేశాను. నువ్వూ మరచిపో'' అని చెప్పినప్పుడు విచారించిందా అనే విషయమూ ఎవరికీ తెలియదు. అలిమేలమ్మకి తెలిసిన భాష, మౌనమే!

ఈ అయిదు సంవత్సరాలలో, రవికి తెలియపర్చకుండా ఎన్నో కార్యాలు జరిగాయి! అతని తమ్ముళ్లయిన ముత్తయ్యకి, సోముకి, రెండు సంవత్సరాల క్రితం పెళ్ళిళ్ళు అయ్యాయి. అతని పెద్ద అక్కయ్య కామాక్షి, భర్త పోయినందున మామగారి యింట్లోనే ఉంటూ ఉండేది—భర్త ఆస్తిని తన పేర వ్రాయించుకుని, చేతిలో చంటిపిల్లతో పుట్టింటికి వచ్చేసింది. ప్రక్క ప్రక్క ఊళ్లలోనే ఉన్న పంకజం, ఇందిర రెండు సంవత్సరాల కొకసారి పుట్టింటికి వచ్చి ఇద్దరు పిల్లల్ని ఎత్తుకున్నారు. రవి ఎత్తుకు తిరిగిన ముద్దుల చెల్లెలు సుశీల, పమిట వేసుకుని పెళ్ళికి ఎదురు చూస్తోంది ....

రెండు నెలల క్రితం సింగారంపిళ్ళెకి షష్టిపూర్తి జరిగింది. అప్పుడే మౌనం వీడినట్టు, ఆహ్వానపత్రికల్లో విలాసాలు వ్రాస్తున్న భర్త దగ్గరకి వచ్చి ''వాడికి .... రవికి....ఉత్తరం వ్రాశారా?'' అని అడిగింది. కానీ, అతను ఆమెను విసుగుతో చూసారు. ఆమె ''లేదు'' అని అర్థం చేసుకుంది. ఆయన చూపుకు భయపడి మౌనంగా వెళ్లిపోతుం టేనే ఆయన ఆమె మనస్సుని అర్థం చేసుకున్నారు. ఆవిడ తన పక్షం కాకుండా, రవి పక్షమే మ్రొగ్గిందని తెలుసుకున్నారు. అయినా కూడా ఆయన--రవిని గూర్చి ఒక నిర్ణయానికి వచ్చి నందున, వాణ్ణి పిలవటంలేదని గట్టిగా పట్టుపట్టారు. షష్టిపూర్తి జరిగి రెండు నెల లయింది. అప్పుడంతా ఆమె సంతోషంగానే ఉంది. రవి లేని కొరతని గూర్చి ఎవరో ఒకరు అన్నప్పుడే తప్ప వేరే సమయాల్లో ఎవరూ పట్టించుకోలేదు. అలమేలమ్మ కూడా అంతే .... ఆమె మౌనాన్ని చూసి ఆమె భర్త అలాగే అనుకున్నారు.

ఇలాంటి సమయంలో, ఏభై ఏళ్లయినా నిండని ఆవిడ అన్నింటినీ వద్దనుకుని రెండు రోజుల క్రితం గన్నేరు—వేరుని నూరుకుని త్రాగి, చావడానికి ఎందుకు ? ప్రయత్నించింది రవి దూరమయ్యాడని బెంగా ? లేదా కామాక్షి చిన్న వయస్సులోనే భర్తని పోగొట్టుకుందని దుఃఖమా ? పెద్దవాడికి పిల్లలు లేరే అని బెంగా ? లేక ఇవన్నీ కలిసి ఒక విరక్తి ఏర్పడ్డందునా ? .... ఏదైనామా ఇంత హఠాత్తుగా ఇలా చెయ్యడానికి కారణ మేమిటి ?

ఆ యింటిలో ఉన్నవా రెవ్వరికి ఏదీ అర్థం కాలేదు. దైవవశాత్తు ఆమె ఈ పనికి పూనుకున్నది అని తెలిసి వైద్యునికి కబురు పంపారు.

''అత్తా కోడళ్ల గొడవ లేమయినా ఉన్నాయా?'' అని వైద్యుడు రహస్యంగా ప్రశ్నించాడు.

''అది నోరుతెరచి మాట్లాడితే కదా దెబ్బలాటలకి ? అవేమీ లేని కుటుంబం అండీ ఇది'' అన్నారు సింగారంపిళ్ళె.

''అయితే వేరే కారణం లేదు.మీ రెండో కొడుకుని చూడాలనుందని కల్గిన బెంగే ఇది. పిలిపిస్తేనా మంచిది. పిల్ల లందరికి ఒకసారి వ్రాయండి. వచ్చి చూస్తే, ఆవిడ మనస్సు మారుతుంది'' అని చెప్పి వెళ్లాడు వైద్యుడు.

సింగారంపిళ్ళె భార్య మౌనానికి అర్థాలు తీసుకుని, ఆమె మనస్సును అర్థం చేసుకోనందుకు తన్ను తాము తిట్టుకున్నారు. ఆమె ఈ చర్యకి కారణం, రవిని ఆమెనించి దూరం చేసినందువలన అని అనుకుని ''దానికోసరం'' అని ఆఖర్న రవికి ఒక ఉత్తరం వ్రాసి ప్రక్క ఊళ్లలో ఉన్న కూతుళ్లను స్వయంగా పిలుచుకు వచ్చారు. ఇప్పుడా ఇల్లంతా పిల్లలూ, అల్లుళ్ళూ, మనవలూ, మనవరాళ్లతో నిండి ఉంది.

తెలివి రాగానే, అలిమేలు ''అయ్యో'' అని ముఖంమీద కొట్టుకుని ఏడ్చింది: ''ఇదంతా ఏమిటి? అందర్నీ పిలుచుకువచ్చి నా పరువు ఎందుకు తీస్తారు. అయ్యో నా రాతా .... '' అని ఏడ్చింది. భర్త ఎలా ఓదార్చినా ఆవిడ ఊరుకోలేదు. అతన్ని తిట్టనేరమకదా అన్నట్టు తన్ని తానే శపించుకుంది.


ఇప్పుడు రవి వచ్చాడు. వాడికి ఉత్తరం వ్రాసిన విషయం ఆమెకి తెలియదు. వాడి రాక ఆమెకి

37—వ పేజీ చూడండి

# గోపాలా

**పా. వి. సాగర్**

వేణువు నూదర గోపాలా
వందిత మురళీ గానవిలోలా
ఉప్పొంగిన హృదయవీణలు
వేన వేలుగా పల్లవి పాడ
పులకరించి నయమున
కెరటములు
తీరము తాకుచు తాండవమాడ
తరువులు నీ గానామృతమును
గ్రోల
ఔనౌనగునని శిరము లూపగా
పక్షిగణములు-పారవశ్యమున
ఆలకింప నిజ-గానమువీడి
పాడ వేలరా గోపాలా
పీడితజన సంతోషకరా!
మలయ మలయ మారుతము
మెల్ల మెల్లగ వీవగా
పులకించిన పుష్పాంగన పుప్పొడి
వెదజల్లగా
బీటలువారిన హృదయ
క్షేత్రములు
సస్యశ్యామలములై విలసిల్ల
॥వేణువు॥
వేణునాదమును వినినయంతనే
కోటిరాధలు నాట్యమాడగా
కాలియందెల ఘలఘల ధ్వనులే
కొండ చరియలలో మారు
మ్రోగగా ॥పాడవేల॥
వేణునాదమే నీలమేఘమై
రసమయధారలుగా కురియ
గానజలధిలో జగము తేలగా
అణువణువున నవరాగము చింద
కణకణమున నవజీవము వెలయ
వేణువు నూదర గోపాలా
వందిత మురళీ గానవిలోలా!







# మౌనం ఒక శాపం

తెలుసా 'కోడళ్ళు అంట్ల ఎంటున్నారు' అని ప్రారంభించారు. మనింటి కోడళ్ళు ఎవరు గయ్యాళులు చెప్పు. అత్త మామ లిద్దరి విషయంలో ఎంత చక్కగా నడుచుకుంటున్నారు అది అందరికీ తెలిసినదేగా కానీ, ఏదో అవాలి అని అపవాదు వేస్తున్నారే కాని, దేవుడి దయవల్ల అమ్మ ప్రతి సంది నిందలకి స్థానం లేకుండా ....'' అని కామాక్షి చెప్తూవుంటే 'వీటన్నిటికీ నేనా కారణం' అని నిశ్చేష్టుడయ్యాడు. రవి.

''సరి, సరి. ఎండెక్కకుండా మీరు స్నానం చేయండి'' అని మరదిని హెచ్చరించింది సదివ. సుశీల తయారుగా ఉంచిన సబ్బుబిళ్ళ, తువ్వాలు తీసుకుని పెరట్లోకి వెళ్లి ఈ అయిదేళ్ళలో తోటలోని మార్పుల్ని గమనించాడు రవి అతని మనసుని మారగొన్నది ఆ పనసచెట్టు ఒక్కటే.

అయిదు సంవత్సరాల క్రితం ఆకులతో మాత్రం ఉన్న ఆ చెట్టు అడుగుభాగమంతా అనేక కొమ్మలతోటి కాయలతోటి బ్రహ్మాండంగా నిలుచుంది. ఆ చెట్టు కొమ్మలలో కన్నా మొదట్లో కాయలెక్కువగా ఉన్నాయి. కాయల్ని చేత్తో తడిమిచూసి తొనల తీపిని గురించి ఆలోచించుకున్నాడు. రవి

''వెళ్ళేటప్పుడు తీసుకు వెళ్ళొచ్చు. దానికి పనసతొనలంటే చాలా ఇష్టం'' అని తన భార్యని గురించి ఆలోచించుకున్నాడు.

తన అన్నగారికి, తమ్ముళ్ళకి, బావలకి తనమీద కోపం లేదని అందరూ కలిసి భోజనం చేస్తుంటే రవి తెలుసుకున్నాడు అతనితో మాట్లాడ్డం గాని. పంక్తి భోజనం చెయ్యడానికి గాని ఒప్పుకోనందున తండ్రికి తనమీద కోపం ఇంకా తగ్గలేదని గ్రహించాడు మధ్యాహ్నం భోజనాలయ్యాక అందరూ తల్లి దగ్గరికి చేరారు ఇద్దరు అల్లుళ్ళూ మామగారితో వీధి అరుగుమీదకి వెళ్లి కూర్చున్నారు

''ఆ మనిషి నిన్ను కూడా పిలిపించారా ? అయ్యో నా రాత ! నన్ను ఎందుకు ఇలా అణుపణువుగా చిత్రవధ చేస్తున్నారు ?'' అని గట్టిగా రాగాలు పెట్టిన అలమేలు గొంతుక విని, సింగారం పిన్ని, అల్లుళ్లు ఇద్దరితో లోపలికి వచ్చారు.

రవి వస్తే, అతను తిరిగి కుటుంబంలో ఒకడుగా తిరగడం చూస్తే, ఆమె మనస్సు మారుతుందనుకున్న అందరు నిర్ఘాంతపోయి నిల్చున్నారు. రవిని చూడగానే ఆమె తనని తాను కొట్టుకుని, ఏడ్వడం చూసి ఏమి చెయ్యాలో తెలియక నిశ్చేష్టులైనారు

''అమ్మా ! నేను ఎక్కడున్నా, నామీద నీ ప్రేమ తరగదన్న ధైర్యంతోటే నేను దూరంగా ఉన్నాను అప్పుడంతా మౌనంగా ఉండి, ఇప్పుడెందుకమ్మా నీ ప్రాణాల్నే తీసుకోవటానికి ప్రయత్నించావు ? అమ్మా ! నే రావటం నీకు నచ్చలేదా ? నన్ను చూడ్డానికే నీకు ఇష్టంలేదా ?'' అని ఆమె పక్కనే కూర్చుని చేతులు పట్టుకుని ప్రాధేయపడ్డాడు రవి.

అతని మాటలకు ఆమె రాగాన్ని తగ్గించినా పసిపిల్లలా వెక్కివెక్కి ఏడ్చింది. కళ్ళ నీటిని కారుస్తూంటేగా, అతన్ని చూసి హీనస్వరంతో ''మీ ఎవరిమీదా నాకు కోపమూ, విచారమూ

లేడు. నేనే పిసిని" అని కొడుకు—చేయి పట్టుకుని ఏడ్చింది.

ఆమె—రాగాలు తగ్గేవరకూ ఆమె ప్రక్కనే మౌనంగా కూర్చున్నాడు రవి. ఆమె—మనస్సుని మార్చి కుటుంబంలోని అశాంతిని మాపుతాడని తండ్రితో సహా అందరూ వేచిఉన్నారు.

"అమ్మా—ఇప్పుడు నేను నీ కొడుకునన్న సంగతి మరచిపోయి, డాక్టరునన్న విధంగా మాట్లాడాలి. ఏది, చేయి చాచు" అని నాడి పరీక్షించడానికి ప్రయత్నించేసరికి:

"వద్దురా రవీ" అని ఏడ్చింది తల్లి.

"ఉష్ ...... నిన్ను నీవు వృధాగా శ్రమ పెట్టుకోకు" అని హెచ్చరించి నాడి పరీక్షించాడు. చిరునవ్వుతో సుశీలని వెళ్లిపొమ్మని సైగ చేశాడు. గది తలుపులు మూసి తల్లి దగ్గరగా వచ్చి రహస్యంగా ఏవో అడిగాడు. గదిలోంచి నిట్టూర్పులు, ఏడ్పు, రవి శాంతపర్చడం బయటికి వినిపించింది.

"రవీ! నా పరువు కాపాడాలిరా! దేవుడే నిన్ను ఇక్కడికి పంపాడు."

"ఊరుకో అమ్మా! ఇష్టం వచ్చినట్లు అనకూడదు. ఇప్పుడు పరువు ఏమి పోయింది. పిచ్చి దానిలా దీనికోసరం ప్రాణం తీసుకుంటారా! ఓ! ఇదే వేరే దేశంలో అయితే ఎంత గౌరవానికి, ఈర్ష్యకి కారణం అవుతుందో తెలుసా. నువ్వు చాలా పుణ్యం చేసుకుని ఉండాలి. ఈర్ష్యవల్ల ఎవరైనా వేళాకోళం చేస్తే చేయనివ్వు.... అమ్మా! ఈ మాతృత్వం చాలా పవిత్రమైనది. దీనికోసరం ఇలా చెయ్యొచ్చా! అయ్యో, అమ్మా! అమ్మా ...." అని నవ్వుతూ రవి బయటికి వచ్చాడు. అంతలోగా హాల్లోంచి అతని తండ్రి తోటలోనికి వెళ్లి పోయారు.

అందరికీ సంగతి అర్థమయిందో లేదోనని రెండు చేతులు కలిపి "ఒక గుడ్ న్యూస్ .... మన అమ్మ మనకి ఒక తమ్ముణ్ణో చెల్లెల్నో ఇవ్వబోతోంది" అని చెప్పగానే, అక్కడ నిశ్శబ్దం నిలయం చేసింది. హాల్లో కూర్చున్న అల్లుళ్లిద్దరూ నవ్వారు. ఆ నవ్వు రవి—తల్లి దేహంలో మూదుల్లా పొడిచింది. అందులో ఒకరు "సరే! పెళ్లయి రెండు నెల అయిందో లేదో కొన్ని రోజులలో గాజులు పెడ్తారన్నమాట ....."

"ఇందులో నవ్వుకూ, వేళాకోళానికో ఏమీ లేదు. ఎన్నో కుటుంబాలలో తల్లి, కూతురు ఒకేసారి పురుడు పోసుకోవటంలేదూ? అమ్మ పదహారు సంవత్సరాలుగా సుశీలకి తర్వాత కాన్పు లేకుండా ఉన్నందున, ఇప్పుడు ఇలా వచ్చినందున మీకు ఆశ్చర్యంగాను, అవమానంగానూ ఉండొచ్చు. ఆవిడా, మీరు "ఇంకమీదట ఏంలేదు" అని నిర్ధారణకి వచ్చినందున ఇది ఒక ఆశ్చర్యకరమైన విషయంగా ఉంది. మన నిర్ధారణ తప్పయితే, మనం సిగ్గుపడాలి. నన్ను కన్నతల్లి ఇంకా స్త్రీత్వంతో ఈ వయస్సులోనూ ఉండి, తిరిగి తల్లి కాబోతోందని నాకు చెప్ప నలవికానంత గర్వంగానూ ఉంది ...." అని ఆనందోత్సాహంతో రవి చెప్తుతూ, వదిన ముఖం మాడ్చుకుని వెళ్లటం గమనించాడు

"ఆవిడకి ఆవిడ బెంగ."

"ఒరేయ్. నా దగ్గర ఆడితే కర్ర విరుగుతుంది" అని సోమూని, మనవడిని చేతి కర్రతో తరుముతున్నాడు తండ్రి.

"ఎంతలేదన్నా సోమూ నాన్న దగ్గర చనువుగా ఉంటాడు. ఎంతైనామా ....

"సోమూ .... ఏమిట్రా నాన్న దగ్గర గలభా" అని రవి అరిచాడు

"ఏమీలేదు....? అని సోము తండ్రిదగ్గరనుండి వెనక్కు వచ్చేశాడు.

రెండురోజు లయ్యాయి.

ఇంట్లో హఠాత్తుగా ఒక విధమైన నిశ్శబ్దం తాండవమాడింది. ఎవరూ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేదు. ఆ నిశ్శబ్దంలో ఒక్కొక్కరి చూపులోనూ, ఓ లక్ష నిందారోపణలు, అపార్థాలు ప్రతిఫలించాయి. తనలో తాము నవ్వుకున్న చిన్న కోడళ్లని రవి గమనించాడు. తల్లి కంటె కూడా

కొత్తగా అత్తగారింటికి వెళ్లిన అమ్మాయి, సలహా కోసం డాక్టరు దగ్గరికి వెళ్ళింది:

"డాక్టరుగారూ! నాకు రాత్రిళ్లు నిద్రపట్టడం లేదండి!"

"రాత్రిపూట పడుకోబోయే ముందు ఓ గ్లాసెడు పాలూ-రెండు మూడు బిస్కట్లు తిని కొన్నాళ్లు చూడండి!" సలహా ఇచ్చాడు డాక్టర్.

"అదేమిటండీ! మూడు నెల్ల క్రింద అడిగినప్పుడు రాత్రుళ్ళు ఏమీ తినవద్దని చెప్పారుగా!"

డాక్టరుకు ఏం చెప్పాలో తోచక "అమ్మాయ్! అప్పటికీ ఇప్పటికీ వైద్యవిధానం మారి పోయింది మరి!" అన్నాడు.

శివనందన్ (బొంబాయి)

ఎక్కువ వేదన అనుభవిస్తూ సిగ్గుతో కుంచించుకుపోయారు కామాక్షి, సుశీలా—ఇద్దరూ.

మౌనం .... మౌనం ... మౌనం .... అబ్బ! అది ఇంత దారుణమైన భాష?

"ఊరిని మాత్రం అంటే చాలా? కావలసిన వారు మాత్రమో? కన్న కొడుకులు కూడాను ... ఛీ వీళ్ల నీచబుద్ధి చెప్ప నలవిగాదు. తల్లిని చూసి వేళాకోళంచేసేవారిది ఒక పుట్టుకా?" అని మనస్సులో తిట్టుకున్నాడు రవి.

వీటన్నిటికీ భయపడే అమ్మ చావడానికి ప్రయత్నించిందన్న సత్యం కళ్లని చెమర్చింది. ఇంట్లో ఉండే అందరూ తల్లిని మౌనంతో హింసించటం అతను సహించనేరకపోయాడు తండ్రి—దగ్గరికి వచ్చాడు.

"నాన్నా! నన్ను క్షమించండి ... అమ్మ మనస్సులోని బాధ నాకు అర్థమవుతూంది. మనవాళ్ళింకా పెరగలేదు. మాతృత్వాన్ని గౌరవించనేరనంతటి హీనస్థితిలో ఉన్నారు. ఇక్కడ అమ్మ ఉండడం చాలా కష్టం. ఆవిడని నాతో రానియండి ....." అనేసరికి కొడుకుని చూసి అతని మనసు ప్రేమతోనూ, గర్వంతోనూ నిండినా కూడా, వెనకటి నిరాదరణతో ముఖం త్రిప్పుకుని "నిన్ను కన్నదేగా. నా అనుమతి ఎందుకు? వస్తే తీసుకెళ్లు" అన్నారు.

రవి ఒకరోజంతా తల్లి దగ్గరగా కూర్చొని స్థితిగతులన్నీ మెల్లగా చెప్పాడు: "అది చాలా మంచిది. అమ్మా! ... నువ్వు వేరేగానే ఉండొచ్చు. వాళ్ల దేశంలో ఇవన్నీ చాలా సాధారణమైన విషయాలు. నువ్వు దానితో మెలిగితే ఇంక విడిచి ఉండనేరవు ..."

"ఏమిట్రా భాష తెలియని దాని దగ్గర కూడా అవమానించబడాలా?" అని ఏడ్చింది తల్లి.

"ఏమిటమ్మా, ఇక్కడ నిన్ను అవమానపరిచే వాళ్లంతా ఏ భాషతో మాట్లాడుతున్నారు? నోరు విప్పకుండానే కదా అన్నీ జరుగుతున్నాయి? అలాగే అనురాగం, మర్యాద చూపనేరదా? ఒకర్ని నిందించడానికో ప్రేమించడానికో భాష కావాలా అమ్మా?" అని రవి చెప్పడంతో ఆవిడకి అర్థమయింది. తల్లి కొడుక్కేసి చూసింది. తర్వాత కొడుకు—చేతులు పట్టుకుని ఏడ్చింది.

వీధిలో బండి వచ్చి నిలుచుంది.

అందరితోటి చెప్పాక, అందరూ బయటికి వచ్చి నిలుచోగా, ఆవిడ బండెక్కింది. ఆవిడ వెనకే వచ్చి, సూటుకేసు బండిలో పెట్టుకుని పదిన రాజ్యాన్ని కెదురుగా నిలిచాడు రవి.

అప్పుడు పాలు—కారుతున్న రెండు పనసపళ్ళు కోసి తీసుకుని వచ్చి: "ఏమిటన్నయ్యా! అడిగి తీసుకోకుండానే వెళ్తున్నావు" అంటూ వచ్చాడు సోము. రవి—మనస్సులో, కాయలతో నిండిన బ్రహ్మాండంగా ఎదిగిన పనసచెట్టు నిలిచింది.

"వదినా, మన తోటలోని పనసచెట్టు చూశావా? అందులో కొమ్మలు కాకుండా, మొదలులోనే కదా కాయలు కాచింది. అందువల్ల మొదలుకీ, కొమ్మలకీ పగా? కాయలు కాచినందున కొమ్మలకి ఆధారం పోదని అనే నిజం మారుతుందా?" అని ఏదో చెప్పబోయాడు. కానీ, చెప్పక తల తడుముకుని "సరి; నువ్వు శీఘ్రంగా అన్నని తీసుకుని పట్నానికి రా. వచ్చే సంవత్సరం నేను వచ్చి నిన్ను తీసుకెళ్లాలి. సరే గానీ వదినా! నువ్వనుకున్నట్లు కాదు; అమ్మ అనుకున్నట్లు మాతృత్వం ఏమీ దోషం గాదు" అని నవ్వాడు రవి.

అప్పుడు బండి—దగ్గరకి వెళ్లి, భార్యకి ఏమి చెప్పి వీడ్కోలివ్వడమో తెలియక మౌనంగా నిలుచున్నారు రవి—తండ్రి. ఇద్దరూ ఒకర్నొకరు మౌనంగా చూసుకున్నారు....

"నాన్నా, నే వెళ్తొస్తాను. అమ్మని గురించి మీరేం బెంగ పెట్టుకోకండి నేను చూసుకుంటాను. నే వస్తా!" అని బండెక్కాడు రవి.

కానీ, తండ్రి అప్పుడూ రవితో మాట్లాడలేదు. మాట్లాడ్డానికి నోరో, మాటలో లేవు. హృదయం మాత్రం కళ్లలో ప్రతిఫలించింది. బండి వీధి చివరికి వెళ్లేవరకూ భార్యని, కొడుకుని చూస్తూ వీధిలోనే నిలుచున్నారాయన. ★